మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :252 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 10-02-2025 పేజీలు :4 వెల : 2రూ

## మోదీ సర్కార్ అద్భుత విజయం..

## మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్..!



భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు.ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు.విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు.'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.

### కాంగ్రెస్ బీసీ రాజకీయానికి

## బీఆర్ఎస్ కౌంటర్



తెలంగాణలోని ప్రధాన పార్టీల రాజకీయాలన్నీ బీసీల చుట్టూ తిరుగుతున్నాయి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ సర్కార్.. ముందుగా కులగణన సర్వే చేపట్టింది. ఆ సర్వే నివేదికను అసెంబ్లీ ముందు ఉంచి బీసీలకు సామాజిక న్యాయం చేసేందుకు అడుగులు వేస్తున్నామని ప్రకటించింది. ఈ క్రమంలో స్వతంత్రం తరువాత దేశంలో కులగణన చేపట్టి బీసీల జనాభా లెక్కలను తేల్చింది తామే అంటోంది కాంగ్రెస్. ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని.. ఈ విషయాన్ని బీసీలు గుర్తించాలని కోరుతోంది. కులగణన సర్వే అంశాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించింది.

కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చేలా బీఆర్ఎస్ వ్యూహం అయితే కాంగ్రెస్ బీసీ రాజకీయాలకు కౌంటర్ సిద్ధం చేస్తోంది బీఆర్ఎస్. పార్టీలోని బీసీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కులగణన సర్వేలోని తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగాలని నేతలు, శ్రేణులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు అనేక హామీలు ఇచ్చింది కాంగ్రెస్. ఇందులో ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని ఆరోపిస్తున్న బీఆర్ఎస్.. ఇదే విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కామారెడ్డిలోనే సభను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఈ అంశం కూడా చర్చకు వచ్చింది. కాంగ్రెస్ సభ పెట్టిన స్థలంలోనే బీఆర్ఎస్ మీటింగ్ కాంగ్రెస్‌కు ఈ అంశంలో గట్టి కౌంటర్ ఇవ్వాలంటే కామారెడ్డిలో అప్పుడు ఆ పార్టీ పెట్టిన స్థలంలోనే తాము కూడా ఓ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ సభ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఏ విధంగా విస్మరించిందనే అంశాలను ప్రజలకు వివరించడంతో పాటు తాము బీసీలకు ఇప్పటివరకు ఏం చేశాం.. మళ్లీ అధికారంలోకి వస్తే బీసీల కోసం ఏం చేస్తామనే అంశాలను బీఆర్ఎస్ వివరించే అవకాశం ఉందని తెలుస్తోంది. కులగణన సర్వేను తీవ్రంగా తప్పుబడుతున్న బీజేపీ.. ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబడుతోంది. దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్.. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తుండటంతో.. ఈ అంశంపై తాము కూడా సీరియస్‌గానే పోరాటం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది.


### కాంగ్రెస్‌తో పొత్తు కోసం బీఆర్ఎస్

## ఆరాటం:



కేంద్ర బొగ్గు, గనుల మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఓ ట్వీట్ చేసిన ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని అందులో పేర్కొన్నారు. ఢిల్లీలో అవినీతి పార్టీ ఆమ్ ఆద్మీ ఓడిపోవడంతో బీఆర్ఎస్ ఇబ్బందులో కూరుకపోయిందని, ఈ క్రమంలో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవాలని బహిరంగ ఆహ్వానం ఇచ్చారంటూ విమర్శించారు. పాత స్నేహితులు తిరిగి కలవబోతున్నారని తెలిపారు. కేసీఆర్ కాంగ్రెస్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభించారని, 2004లో ఆయన కూటమిగా ఎన్నికలలో పోరాడి %ఖూూ%1లో మంత్రి అయ్యారంటూ గుర్తు 2లో

## తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం.



తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం నమోదు అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ..ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఆమెకు ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకు ఇటీవల కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మించిన తర్వాత నెల రోజుల కిందట నరాల నొప్పులతో అనారోగ్యం బారిన పడింది. దీంతో కుటుంబ సభ్యులు సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఇలా ఆమె వైద్యానికి లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం లేకుండాపోయింది. చివరికి ఆసుపత్రిలో 2లో

## ఇక పోటీ లేనట్లేనా..?



పదిహేనేళ్లుగా అక్కడ గులాబీ గుబాళింపు ఓ రేంజ్ అన్నట్టు..! ఏ ఎన్నిక జరిగినా కారే దూసుకుపోయేది. కట్ చేస్తే ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో తర్జన భర్జన పడుతోంది ఉద్యమ పార్టీ. ఇంతకీ ఆ ఎన్నికేంటి? పింక్ పార్టీ సైలెన్స్‌కు కారణమేంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.ఇటీవల గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజపరిచే ప్రయత్నమూ 2లో

## దేశవ్యాప్తంగా వెలిగిపోతున్న బీజేపీ..



దేశంలో బీజేపీ హవా నడుస్తోంది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి.. పదకొండేళ్లు గడుస్తున్నా.. బీజేపీ గ్రాఫ్ పైపైకి వెళ్తోంది తప్ప.. ఇప్పట్లో తగ్గేలా కనిపించడంలేదు. ప్రధాని మోదీ నేతృత్వంలో కమల వికాసం నడుస్తూనే ఉంది. లేటెస్టుగా ఢిల్లీ కూడా తమ ఖాతాలో పడడంతో.. 15 రాష్ట్రాలకు పెరిగింది బీజేపీ అధికారం. %చీణూ% కాకుండా కేవలం బీజేపీ 15 రాష్ట్రాల్లో సత్తా చాటింది. ఎన్డీఏ కూడా కలుపుకుంటే.. 19 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. కాగా.. ఢిల్లీలోని 70 స్థానాల్లో బీజేపీ 2లో

### బీజేపీ ఎదగడానికి బీఆర్ఎస్సే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 9: తెలంగాణలో బీజేపీ ఎదగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనేని.. ముమ్మాటికీ ఆ ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు అందించినందుకు అభినందనలు అంటూ బీఆర్ఎసకు చురకలు అంటించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడ కాంగ్రెస్ ఓటమి పాలవ్వడంపై రాహుల్‌గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు.

## కాంగ్రెస్‌తో పొత్తు కోసం బీఆర్ఎస్ ఆరాటం:

చేశారు. ఇంకా, 2014లో తన %ు=ూ% పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని హామీ ఇచ్చారని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటేనని బీజేపీ మొదటి నుంచి చెబుతూనే ఉంది. ఒకే గూటి పక్షులు ఎలాగైనా కలిసి వస్తాయి. అవినీతి, మైనారిటీ సంతృప్తి, వంశపారంపర్య రాజకీయాలు, అధికార దాహం ఈ రెండు పార్టీలకు సాధారణం. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు.. మతతత్వ ఎంఐఎం పార్టీ చేసిన ఒప్పందంలో మంచి స్నేహితులు అయ్యాయని తెలంగాణ ప్రజలకు తెలుసు" అంటూ మంత్రి కిషన్ రెడ్డి ఆయన విమర్శించారు.

## తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం.

చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు.మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కారణంగా పలువురు మృతి చెందారు. ఇప్పటికే చాలా మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యాధితో మరణం సంభవించడం ఇదే మొదటిదని వైద్యులు తెలిపారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుందని.. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఈ జీబీఎస్ వ్యాధి గురించి ప్రజలు ఆందోళకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. బాధితుల్లో కొన్ని వారాల పాటు వ్యాధి లక్షణాలు ఉంటాయి. చికిత్సతో బాధితులకు నయం చేయొచ్చని అంటున్నారు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగ నిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది అని వైద్యులు తెలిపారు.ముఖ్యంగా నరాలపైనే జీబీఎస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

## చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులపై దాడి ఖండనీయం



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అభయ ఆంజనేయ బ్రాహ్మణ సమితి ప్రకటించింది. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రముఖ హిందూ ధార్మిక ప్రముఖులు పాలకుర్తి శశగిరిరావు, రాపాక రాంబాబు, వేదాంతం అప్పలాచారి, డా. వెంకట్రావు ఈ ఘటనను ఖండిస్తూ, హిందూ ఆలయాల అర్చకుల భద్రతపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూ మత విశ్వాసాలపై దాడిగా ఈ ఘటనను గుర్తించాల్సిన అవసరం ఉందని హిందూ సంఘాలు పేర్కొన్నాయి. ఆలయ అర్చకుల భద్రత లేని పరిస్థితిలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఘటనపై విచారణ జరిపి నిందితులను శిక్షించాలని, హిందూ ఆలయాల అర్చకులకు భద్రత కల్పించే ప్రత్యేక చర్యలు చేపట్టాలని హిందూ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 9: తుంగతుర్తి మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపాక రామచంద్రు ను ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పరామర్శించారు.రామచంద్రు తండ్రి పోలేపాక బిక్షం ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి బిక్షం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండ గాని మహేందర్, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, ఎల్సోజు నరేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్ రావు,కలకొట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అమరేందర్, దాసరి మల్లేష్,మధు, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఇక పోటీ లేనట్లేనా..?

చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టుకొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.

మరోవైపు బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి త్వరలోనే ఎన్నికలు వస్తాయని శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ విషయం పట్టించుకోకుండా అసెంబ్లీ ఉప ఎన్నికలకు రెడీగా ఉండండి. స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా ఉండండి అంటూ చెబుతున్నారట చిన్న బాస్. ప్రత్యర్థులతో కలబడి నిలబడాల్సిన సమయంలో కాడెత్తేసే విధంగా మాటలు చెప్పడం వెనక దాగిఉన్న మర్మమేంటి అనేది హాట్ టాపిక్ అయింది.పార్టీ పెద్దలు వేదికల మీద చెబుతున్న దానికి గ్రౌండ్‌లో ఉన్న రియాల్టీకి సరిపోవడం లేదట. లేకపోతే పార్టీకి గుండెకాయ లాంటి చోట జరుగుతున్న ఎన్నికలను గులాబీ పార్టీ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తుంది..? టైట్ ఫైట్ ఇవ్వాల్సిన చోట పెద్ద లీడర్లు లైట్ అన్నట్టుగా ఎందుకు ఉంటున్నారు అనేది అర్థంగాక క్యాడర్ బుర్రలు హీటెక్కుతున్నాయట.. ఎన్నికలు వచ్చాయంటే కారు పార్టీ టికెట్ కోసం ఓ రేంజ్‌లో పోటీ ఉండేది. ఆ పార్టీకి స్ట్రాంగ్ జోన్‌గా పరిగణించే ఉత్తర తెలంగాణలో అయితే టికెట్ వస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉండేది. దానికి తగ్గట్టుగానే ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి ఇతర పార్టీలకు మధ్యే పోటీ అన్నట్టుగా ఉండేది. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. గత రెండు దశాబ్దాలుగా చాంపియన్ గా ఉన్న గులాబీ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయాలంటే గుబులు మొదలయిందట. ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగకపోవడంపై పలు రకాల చర్చలు జోరందుకున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సహా హరీష్, కేటీఆర్, కవితలు ఈ స్థానం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం.సమకాలీన రాజకీయాల్లో సమర్థవంతమైన స్ట్రాటజీ ఉన్న నేతగా కేసీఆర్‌కు పేరుంది. సర్వేలు, ఒపినీయన్స్ ఆధారంగా పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగుతాడనే పేరున్న వ్యూహకర్త, ఎన్నికల్లో పోటీకి వెనుకంజ ఎందుకు వేస్తున్నారనేదీ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. వరుస ఓటముల ప్రభావం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల స్థానం ఎన్నికలపై పడిందట. అదీగాక పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం కూడా అధినేత అనాసక్తిగా ఉండటానికి ఓ కారణమంటున్నారు నేతలు.గత మూడు నెలల నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ తరపున కూడా పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకున్నారు.. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ గులాబీ పార్టీ నుంచి పోటీ విషయంలో ఎటువంటి సంకేతాలు లేకపోవడంతో పోటీ చేద్దాం అనుకున్నవారు సైలెంట్ అయ్యారు. కాంగ్రెస్ తన ఆనవాయితికి భిన్నంగా ఈసారి నామినేషన్ల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారిని బరిలో దింపేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ నేతలు ప్రయత్నాలు చేశారట.అభ్యర్థి సొంత బలానికి పార్టీ మద్దతు తోడైతే విజయం సాధించే అవకాశాలున్నాయని పార్టీ పెద్దలు కేటీఆర్, హరీష్‌లను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేశారట. ఇదే విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారట. పోటీ గురించి ఆయనకు వివరించే ప్రయత్నం చేయగా ఆయన మౌనమే ఆయన సమాధానం కావడంతో మిన్నకుండిపోయారట ఆ ఇద్దరు నేతలు. దీంతో చేసేదేమీ లేక ఆశలు వదులుకోవాలని ఉమ్మడి కరీంనగర్ నేతలకు సంకేతాలిచ్చేశారట.ఇదిలావుంటే, మరి కొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందని సోషల్ మీడియాలో హల్చల్ చేసిన గులాబీ దళం ఒక్కసారిగా సైలెంట్ అయ్యింది. మరోవైపు నియోకవర్గ స్థాయిలో పట్టించుకోవాల్సిన ఇంచార్జీలు నేతలు తమకేం పట్టనట్టు ఉండటం%ొా% ఇప్పుడు పార్టీ కీలకమైన ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో నవ్వే వారి ముందు బొక్కా బోర్లా పడ్డట్టుగా మారిందట గులాబీ పార్టీ చోటా మోటా నేతల పరిస్థితి. పైగా అన్ని పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడిలో ఉంటే తమను మాత్రం స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని లీడర్లు పిలుపు నివ్వడంతో పుండు మీద కారం చల్లినట్టుగా మారిందట. అయితే పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి వెనుకంజ వేయడం వెనక వేరే వ్యూహాలు ఉన్నాయట ఆ పార్టీకి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలంటే వ్యయప్రయాసలతో కూడి వ్యవహారం కావడం.. నాలుగు ఉమ్మడి జిల్లాలకు తెలిసిన నేత దొరక్కపోవడం ఓ కారణమంటున్నారు. అదీగాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో కొన్ని ఉద్యోగాలు ఇవ్వడంతో గ్రాడ్యుయేట్స్ ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నారనే నిర్ధారణకు వచ్చారట గులాబీ బాస్. మూడు నెలల క్రితం నిర్వహించిన ఓ సర్వే రిజల్ట్ ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో బరిలోకి దిగడం లేదనే ప్రచారం సాగుతుంది. మరోవైపు, బీఆర్ఎస్ టికెట్ ఆశించిన నేతలు ఇప్పుడు ఇండిపెండెంట్ గా బరిలోకి దిగనున్నారు. ఫిబ్రవరి పది వరకు నామినేషన్స్ గడువు ఉంది. చూడాలి మరీ చివరి క్షణంలో ఏ నిర్ణయం వస్తుందో..!

# దేశవ్యాప్తంగా వెలిగిపోతున్న బీజేపీ..

48, ఆప్ 22 స్థానాల్లో విజయం సాధించాయి.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరువలేకపోయింది. అయితే.. ఢిల్లీలో విజయానికి ఎన్నోకారణాలున్నాయి. బీజేపీ ఆప్ ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేయడం వల్ల.. ఈ విజయం సాధ్యమైంది.అయితే బీజేపీ రాష్ట్రాల్లో ముఖ్యంగా.. రాజస్థాన్‌లోనూ అదేవిధంగా గెలిచింది. 2023లో బీజేపీ నుంచి భజన్‌లాల్ శర్మ సీఎం అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో విష్ణుదేవ్ సాయ్ ఆధ్వర్యంలో 2023లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉత్తర్ ప్రదేశ్ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ రెండు టర్మ్‌లుగా గెలుస్తూ వచ్చారు. రెండేళ్లలో ఆ రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. ఇక ఉత్తరాఖండ్‌లో ధామి ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగుతోంది. మహారాష్ట్రలో గతేడాది దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం కొలువుదీరింది. పొత్తులోనే అయినా.. బీజేపీకి అత్యధిక సీట్లు వచ్చాయి. ఇక మధ్య ప్రదేశ్‌లో వరుసగా బీజేపీనే ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వచ్చింది. ప్రస్తుతం మోహన్ యాదవ్ సీఎంగా ఉన్నారు. హర్యానాలో గతేడాది అనూహ్యంగా బీజేపీ ఘనవిజయం సాధించింది. సీఎంగా సైనీ.. మరో నెలలో ఏడాది పూర్తిచేసుకుంటారు. గోవాలో బీజేపీ సీఎం ప్రమోద్ సావంత్ అప్రతిహతంగా ముందుకెళ్తున్నారు. ఇక గుజరాత్ సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మోదీ పగ్గాలు చేపట్టిన దగ్గర్నుంచి బీజేపీ ఓటమి ఎరుగలేదు. ప్రస్తుతం భూపేంద్రపటేల్ సీఎంగా ఉన్నారు. అస్సాంలో హిమాంత బిశ్వ శర్మ, అరుణాచల్ ప్రదేశ్‌లో పెమాఖండు, మణిపూర్‌లో బీరేన్ సింగ్, త్రిపురలో మానిక్ సాహా బీజేపీ సీఎంలుగా కొనసాగుతున్నారు. ఇక బీజేపీ మిత్రపక్షాలైనా ఎన్డీఏ పార్టీలు కూడా పలు రాష్ట్రాల్లో పాలిస్తున్నాయి. వాటిలో ఏపీ కూడా ఒకటి%ొా% గతేడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. సీఎంగా చంద్రబాబు మరో నాలుగు నెలల్లో ఏడాది పూర్తి చేసుకుంటారు. ఇక బీహార్‌లో నితీష్ కుమార్ కూడా ఎన్డీఏలో ముఖ్యమైన భాగస్వామి. ఆయన జేడీయూ చీఫ్‌గా.. బిహార్ సీఎంగా రెండు దశాబ్దాలుగా పలుమార్లు గెలిచారు. నార్త్‌ఈస్ట్‌లో మిజోరం తప్ప అన్ని బీజేపీ, ఎన్డీఏ రాష్ట్రాలే. పుదుచ్చేరి కూడా ఎన్డీఏ ఖాతాలో ఉంది. అయితే దక్షిణ భారతంలోని ఐదు రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల్లో %చీణూ% యేతర పార్టీలే పాలిస్తున్నాయి.

# తెలంగాణ అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ



ఘట్కేసర్ ఫిబ్రవరి 9 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ అంబేద్కర్ కూడలి వద్ద, డాక్టర్ మీసాల మల్లేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరి పాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో మాదిగలు 32 లక్షల మంది ఉన్నారు, జనాభా ప్రాతిపదికన వీరికి తొమ్మిది శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది దానిది మేము స్వాగతిస్తున్నాం, అదేవిధంగా అదేవిధంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అమరులైన ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యకర్తలకు నివాళులర్పిస్తూ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పై ఉద్యమంలో పెట్టిన కేసులు అన్నీ ప్రభుత్వం ఎత్తేయాలి, అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నంద్రు నరసింహారావు, గుజ్జ కుంట్ల నరసింహ, గంగారం ఆంజనేయులు మాదిగ, మల్లె నర్సింగరావు మాదిగ, ఎర్రనోళ్ళ నవీన్ మాదిగ, చిలుగురి నిఖిల్, అంజి, బాబురావు, చిలుగురి ఉపేందర్, మహంకాళి మధుసూదన్ బాల్నగర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు

## నా జీవితానికి స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ వజ్రేష్ యాదవ్



ఘట్కేసర్ ఫిబ్రవరి 9 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రభుత్వ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 200వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నా జీవితానికి స్ఫూర్తి అని అన్నారు, తాను రాసిన రాజ్యాంగం వలన చాలామంది లబ్ధి పొందారని, బడుగు బలహీన వర్గాలకు తను ఒక ఆశ జ్యోతి అని, 200వ వారం జ్ఞానమల కార్యక్రమానికి నన్ను పిలవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మేకల దాస్, డాక్టర్ మీసాల మల్లేష్, మురళి జంగయ్య యాదవ్, ముత్యాలు యాదవ్, మాజీ కౌన్సిలర్లు, ఎర్వోళ్ల నవీన్ కుమార్, గంగారం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతా. ...

### – స్వరాజ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు మేకల యాదగిరి రెడ్డి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్, స్వరాజ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య ఐకమత్యానికి, కుటుంబాల మధ్య స్నేహం, మమతానుబంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తానని కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తూ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానన్నారు. కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికకు సహకరించిన మాసయ్యగౌడ్, నాగభూషణం గౌడ్, శ్రీహరి, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, %ూఎదీ% చారి, సర్వేశ్, దర్మయ్య ఒగ్గు, బాల్‌రాజ్, శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.



## ప్రశాంత్ భూషణ్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూూ%) ఓటమి చెవిచూడడం తెలిసిందే. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాల్లో గెలుపొందిన బీజేపీ 27 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఢిల్లీలో అధికార పీఠాన్ని దక్కించుకుంది. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆప్.. ఈసారి కేవలం 22 స్థానాలకు మాత్రమే పరిమితమయ్యింది. ఆప్ కీలక నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురు ఓటమి చవి చూశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమిపై ఆ పార్టీ మాజీ నేత, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ (%ూతీఖంష్ట్రుత్ దీష్ట్రబంష్ట్రుఅ%) స్పందించారు. అర్వింద్ కేజ్రీవాల్ (%ూతీజఱఅఎ ఖవయితీఱఖ్రుశ్రీ%) కారణంగానే ఢిల్లీలో ఆప్ ఓడిపోయిందని ఆరోపించారు. ఈ ఓటమితో ఆప్ పతనం మొదలయ్యిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆప్‌లో కీలకంగా వ్యవహరించిన ప్రశాంత్ భూషణ్.. 2015లో ఆ పార్టీ నుంచి బహిష్కరణకు గురికావడం తెలిసిందే.పార్టీ మూల సిద్ధాంతాలకు దూరంగా ఆప్‌ని కేజ్రీవాల్ నడిపించారని ప్రశాంత్ భూషణ్ ధ్వజమెత్తారు. ఆప్‌ను అవినీతిమయం చేశారని ఆరోపించారు. పారదర్శకం, ప్రజాస్వామ్యం, జవాబుదారితనం వంటి మూల సిద్ధాంతాలు ఇప్పుడు ఆప్‌లో లేవన్నారు. తన కోసం రూ.45 కోట్ల ప్రజా ధనంతో కేజ్రీవాల్ అద్దాల మేడ 'శీష్ మహల్' నిర్మించుకున్నారని.. లగ్జరీ కార్లలో తిరిగారని మండిపడ్డారు. గతంలో ఆప్ మాజీ నేత యోగేంద్ర యాదవ్ కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి కేజ్రీవాల్ బాధ్యుడంటూ ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకత, జవాబుదారీతనం వంటి మూల సిద్ధంతాల నుంచి ఆప్ పక్కకు తప్పుకుందని ఆరోపించారు. ఇప్పటికే సామాజిక కార్యకర్త అన్నా హజారే సైతం ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి నేపథ్యంలో కేజ్రీవాల్‌పై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు.

## భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..




నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గల సహృదయ అనాధ ఆశ్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించి అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, భవాని యూత్ అసోసియేషన్ సభ్యుడు మొహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భవాని యూత్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖాముఖి.

నమస్తే హైదరాబాద్ : రాజపేట మండల కేంద్రంలో ఎన్ కే కన్వెన్షన్ హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నా ని, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలో పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలను కొన్ని పార్టీలు అయోమయాన్ని గురి చేస్తున్నా యని రాజపేట మండలం ఒక క్రమశిక్షణగల నాయకత్వం తో ముందుకు వెళ్తున్నామని, ఏదేమైనా ఆలేరు అభివృద్ధి తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 9: తుంగతుర్తి మండల పరిధిలోనీ రావులపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు చింతకుంట్ల యాకయ్య తండ్రి సోమయ్య రోజులాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. మృతనికి భార్య రేణుక కుమారుడు చింటూ ఉన్నారు. యాకయ్య మృతితో రావులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


## క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : ఈరోజు కూరెళ్ళ గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా క్రీడోత్సవాల సందర్భంగా కూరెల్ల క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## గండి చిత్తారమ్మ జాతర మహోత్సవానికి హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ .

నమస్తే హైదరాబాద్ : యోజకవర్గంలోని శామీర్ పేట్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలో గండి చిత్తారమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ మరియు పొన్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గారు పలువురు నాయకులుతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్ ,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట్ శ్రీనివాస్ ,కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్ ,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత ,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్లు దోసకాయల వేంకటేశ్ ,నర్సింహులు ,పొన్నాల మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ ఉప సర్పంచ్లు గడ్డం రమేష్ ,రమేశ్ ,నాయకులు లక్ష్మా రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ ,శశిధర్ రెడ్డి ,జగదీశ్ గౌడ్,బన్నీ ,భాను చందర్ ,వేంకటేశ్,వంశీ ,నరేశ్ ,తదితరులు పాల్గొన్నారు.





# ఎంతకు తెగించారు!

ఒక మాజీ ముఖ్యమంత్రి కుమార్తెను ఇద్దరు నిర్మాతలు తమ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తానని చెప్పి దారుణంగా మోసం చేశారు. ఆమె నుంచి ఏకంగా రూ. 4 కోట్ల రూపాయలు తీసుకుని ఉడాయించారు. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ కుమార్తె, నటి ఆరుషి నిశాంక్ తనను ఇద్దరు నిర్మాతలు మోసం చేశారని వాపోయింది. ముంబైకు చెందిన నిర్మాతలు మానసి వరుణ్ బాగ్లా, వరుణ్ ప్రమోద్ కుమార్ బాగ్లా తన దగ్గర నుంచి రూ. 4 కోట్లు తీసుకుని మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో సదరు నటి డెహ్రాడూన్‌లోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిర్మాతలపై రూ.4 కోట్ల ఛీటింగ్ తో పాటు మానసిక హింస, బెదిరింపులకు పాల్పడటం వంటి అభియోగాలపై కేసులు నమోదు చేశారు పోలీసులు.ఎలా మోసం చేశారంటే.. సినీ నిర్మాణం తో యాక్టింగ్ రంగలో అనుభవమున్న ఆరుషి నిశాంక్ ప్రకారం , ఇద్దరు నిర్మాతలు ఆమెను మోసం చేశారని ఆరోపించారు. ఆరుషి ఇంటికి ఇద్దరు నిర్మాతలు వచ్చారు. తాను ఎకా ఫిల్మ్స్ ప్రొడక్షన్ లిమిటెడ్ డైరెక్టర్ అని చెప్పుకుంటూ, 'ఆంఖో కి గుస్తాఖియాన్' చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో షానయ కపూర్, నటుడు విక్రాంత్ మాస్సే ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే ఈ చిత్రానికి మరో ప్రధాన నటి అవసరమని సదరు నిర్మాతలు ఆరుషి దగ్గరకు వచ్చారట. ఈ సినిమాలో తాను రూ.5 కోట్లు పెట్టుబడి పెడితే, ఆ పాత్ర తనకు దక్కడమే కాకుండా, సినిమా మొత్తం లాభాలలో 20% కూడా వస్తుందని నిర్మాతలు తనకు చెప్పారట. అంతేకాదు ఆరుషికి పాత్ర నచ్చకపోతే లేదా సంతృప్తి చెందకపోతే, ఆమె చెల్లించిన మొత్తం మొత్తాన్ని 15% వడ్డీతో తిరిగి ఇస్తామని ఇద్దర నిర్మాతలు హామీ ఇచ్చారట. అయితే ఆమెకు స్క్రిప్ట్ కూడా చెప్పలేదు. ఇక ఆరుషి తన డబ్బు తిరిగి అడిగినప్పుడు, ఈ సినిమా షూటింగ్ భారతదేశంలో పూర్తయిందని, ఇప్పుడు షూటింగ్ యూరప్‌లో జరుగుతుందని ఆమెకు చెప్పారట.



# రోహిత్ సెంచరీ ఇన్నింగ్స్..




రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. దీంతో, భారత జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0 తేడాతో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. కటక్‌లోని బారాబాటి స్టేడియంలో ఆదివారం ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ 119 పరుగులు చేసి తన 32వ వన్డే సెంచరీని సాధించాడు. శుభమన్ గిల్ 60 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా 3 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తరపున జో రూట్ 69, బెన్ డకెట్ 65 పరుగులు చేశారు. జేమీ ఓవర్టన్ 2 వికెట్లు పడగొట్టాడు. మూడో వన్డే ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్–కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ. ఇంగ్లాండ్: జోస్ బట్లర్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ ఓవర్టన్, మార్క్ వుడ్, గస్ అట్కిన్సన్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్.

# ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం టాప్ 10 టిప్స్..!

గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేయవద్దు. వాకింగ్, జాగింగ్ లేదా శ్వాస వేగాన్ని పెంచే ఇతర వ్యాయామాలు చేయడం వల్ల గాలిలోని హానికరమైన కణాలు లోపలికి వెళ్లే అవకాశం ఉంది.తగినంత నీరు తాగడం వల్ల మీ శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం మంచిది.గాలి కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీ రోగనిరోధక శక్తిని పెంచడం. దీని కోసం విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు బాగా ఎక్కువుగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోండి.మీరు ధూమపానం చేస్తుంటే వెంటనే మానేయాలి. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే నగరంలో నివసిస్తుంటే ఇది చాలా ముఖ్యం. సిగరెట్ తాగడం కంటే మీ ఊపిరితిత్తులకు హాని కలిగించేది మరొకటి ఉండదు. సిగరెట్లలోని హానికరమైన రసాయనాలు గాలిలోని హానికరమైన కణాలతో కలిసి మీ ఊపిరితిత్తులకు చాలా ఎక్కువ నష్టం కలిగిస్తాయి.ప్రతి రోజు శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తుల పనితీరును వెంరంగంవరచడానికి సహాయపడుతుంది. కడుపుతో శ్వాసించడం, పెదవులను దగ్గరగా ఉంచి శ్వాసించడం వంటి వ్యాయామాలు చేయవచ్చు. మీ ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి స్పృహతో కూడిన ప్రయత్నం అవసరం. అధిక కాలుష్యం ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించడం, నీటిని పుష్కలంగా తీసుకోవడం, పోషకమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం మానేయడం, శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా మీరు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.



# ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ జాబితాలో భారత్ ఏ స్థానం..

విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్ ఉండటం తప్పనిసరి. పాస్‌పోర్ట్ లేకపోతే విదేశాలకు వెళ్లలేరు. ప్రతి దేశానికి వేర్వేరు పాస్‌పోర్ట్‌లు ఉంటాయి. ఇండెక్స్ హెన్లీ %డ% పార్టనర్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాల పాస్‌పోర్ట్‌లను ర్యాంక్ చేసే నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ ఏ దేశానికి చెందినది? ఈ జాబితాలో భారత పాస్‌పోర్ట్ స్థానం ఏమిటి అనే దాని గురించి పూర్తి సమాచారం ఇక్కడ ఉంది.ప్రపంచ ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ హెన్లీ అండ్ పార్టనర్స్, ప్రపంచంలోని 199 పాస్‌పోర్ట్‌లను అవి చేరుకోగల ప్రదేశాల సంఖ్య ఆధారంగా ర్యాంక్ చేసింది. మొత్తం 227 దేశాలలో 193 దేశాలకు వీసా లేకుండా ప్రవేశించడానికి వీలు కల్పిస్తూ సింగపూర్ పాస్‌పోర్ట్ మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో జపాన్, దక్షిణ కొరియా పాస్‌పోర్ట్‌లు ఉన్నాయి. ఈ పాస్‌పోర్ట్‌లు 190 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్ సహా మొత్తం ఏడు దేశాలు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ పాస్‌పోర్ట్‌లు 189 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి.30 దేశాలకు పాస్‌పోర్ట్‌లతో పాకిస్తాన్ 96వ స్థానంలో, ఇరాక్ 97వ స్థానంలో ఉన్నాయి. 27 దేశాలకు వీసా రహిత ప్రవేశంతో సిరియా 98వ స్థానంలో, 25 దేశాలకు మాత్రమే వీసా రహిత ప్రవేశంతోఆఫ్ఘనిస్తాన్ 99వ స్థానంలో నిలిచాయి. జాబితాలో అట్టడుగున పడిపోయాయి. భారతదేశం ర్యాంక్ ఎంత?హెన్లీ ఇండెక్స్ నివేదిక ప్రకారం.. ఈ సంవత్సరం భారతదేశం 80వ స్థానంలో ఉంది. 56 దేశాలకు వీసా లేకుండా ప్రవేశించడానికి వీలు కల్పిస్తుంది. మిగిలిన దేశాలు తజికిస్తాన్, అల్జీరియా, ఈక్వటోరియల్ గినియాతో ఈ స్థానాన్ని పంచుకుంటాయి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 10-02-25 (4).pmd 4 2/10/2025, 3:31 AM